క్లుప్తంగా

ఈ-కేవైసీ చేసుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: హెచ్‌పీగ్యాస్‌కు సబ్సిడీ కోసం వినియోగదారులు ఈ-కేవైసీని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రభుత్వ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఈ-కేవైసీని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.

రూ.50వేల విరాళం



కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో నిర్మించనున్న కాటమయ్య గుడి నిర్మాణానికి, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ రూ.50,116ల విరాళాన్ని ఆదివారం కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీనివాస్, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



మహబూబాబాద్ రూరల్: గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా హైదరాబాదులో జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా సబ్ జైలు జైలర్ శ్రీనివాసరావు ఆదివారం ఉత్తమసేవా అవార్డు అందుకున్నారు.

విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపిక



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఏనుగ ఇందు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపికైంది. విద్యార్థిని ఏనుగ ఇందు విస్తరించదగిన (ఎక్స్పాండబుల్) సీలింగ్ ఫ్యాన్ రాడ్ అనే ప్రదర్శనకుగాను విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపికైందని హెచ్‌ఎం ఎస్.రమేశ్ బాబు తెలిపారు. గైడ్ టీచర్ ఝాన్సీ, కార్యదర్శి మయూరి, ఉపాధ్యాయులు అభినందించారు.

కళేబరాలకు పోస్టుమార్టం

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు బంచరాయి తండా వద్ద కోతుల కళేబరాలకు పశువైద్యాధికారి రాజేందర్ ఆదివారం పోస్టుమార్టం నిర్వహించారు. ఆదివారం 'సాక్షి'లో 'పదుల సంఖ్యలో కోతుల కళేబరాలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి విదితమే.

అంగన్‌వాడీల్లో ఎగరని జాతీయజెండా

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బీ) గ్రామంలో గల ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆదివారం జాతీయ జెండా ఎగురవేయలేదు. లక్ష్మీపురం తండాలో గల అంగన్వాడీ కేంద్రంలో నిర్వాహకులు జాతీయ జెండా ఎగురవేయకుండా ఎంపీపీఎస్ ఎదుట జరిగిన జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. కొమ్ముగూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు జీపీ కార్యాలయ ఎదుట జరిగిన జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ



కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 76 మీటర్ల జాతీయ జెండాను తయారు చేసి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం భారీ ర్యాలీ చేశారు. జాతీయ జెండా ర్యాలీని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.శ్రీకాంత్, కొర్ను రవీందర్‌రెడ్డి, జెండా స్పాన్సర్ ఉపాధ్యాయుడు శ్రీరాములు, పీడీ సురేష్ పాల్గొన్నారు.

శంకుస్థాపన

మహబూబాబాద్: అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 28వార్డులో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు గోగుల అనురాధ, మహ్మద్ ఫరీద్ పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం

మహబూబాబాద్: జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్



మహబూబాబాద్ అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ రమాదేవి



మహబూబాబాద్ అర్బన్: ఏకశిల ఏంజెల్స్ హైస్కూల్‌లో విషధారణలో చిన్నారులు



మానుకోట వ్యవసాయ మార్కెట్‌లో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ సుధాకర్



నెహ్రూసెంటర్: జెండాకు వందనం చేస్తున్న డిపో మేనేజర్ శివప్రసాద్



జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మిఠాయిలు పంచారు.

- సాక్షి నెట్‌వర్క్



కేసముద్రం: వ్యవసాయ మార్కెట్‌లో..



తొర్రూరు: జూనియర్ సివిల్ కోర్టులో జెండా వందనం చేస్తున్న జడ్జి సరిత



పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో...



చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



గార్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో..



నెల్లికుదురు: తహసీల్దార్ కార్యాలయంలో..



కొత్తగూడ: జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్



దంతాలపల్లి: వేషధారణలో విద్యార్థులు



బయ్యారం: తహసీల్దార్ కార్యాలయంలో..



మహబూబాబాద్ అర్బన్: నలంద డిగ్రీ కళాశాలలో..



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



గంగారంలో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు



నర్సింహులపేట: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ నాగరాజు



కురవి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సునీల్‌రెడ్డి

తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దంతాలపల్లి: తండాలు స్వయంగా అభివృద్ధి సాధించడం కోసమే నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని మేఘ్యతండా, రేఖ్యతండా, దుబ్బతండాలను కలుపుతూ ఏర్పాటు చేసిన నూతన పంచాయతీ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండా వాసులు స్వయంగా పరిపాలన నిర్వహించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు, రాజేశ్వర్, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఏఓ వాహిని, ఆర్‌ఐ నజీముద్దీన్, ఎంపీఓ అఫ్సర్‌పాషా, దీక్షిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్, తండావాసులు పాల్గొన్నారు.



దంతాలపల్లి: జీపీ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

క్షీరాభిషేకం

మరిపెడ: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. ప్రభుత్వం నాలుగు పథకాలు ప్రవేశపెట్టిన సందర్భంగా మరిపెడలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకుడు యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి



మాట్లాడుతున్న రెడ్యానాయక్

మరిపెడ: గత ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదైనా కొత్తగా అభివృద్ధి ఏమి జరగలేదని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిందూర, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్‌లు, గుడిపుడి నవీన్, అచ్చుతరావు, వెంకన్న, మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు. వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ రాగా అదే సమయంలో రెడ్యానాయక్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు వేదికపై ఉన్నారని తెలిసి వెనుదిరిగి వెళ్లిపోయాడు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి తనను అవమాన పరిచావని, స్థానిక ఎమ్మెల్యే రాకముందు సమావేశం ఎలా నడుపుతావని హెచ్చరించినట్లు సమాచారం.

సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పుల సభకు మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య పిలుపునిచ్చారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ఆదివారం సభను విజయవంతం చేయాలని అంబేడ్కర్ విగ్రహానికి పీరయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పీరయ్య మాట్లాడుతూ.. దేశంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ చివరి దశకు వచ్చిందన్నారు. అనంతరం 2,3 వార్డుల్లో డప్పులతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కుమార్, జ్యోష్న శివకుమార్, లక్ష్మయ్య, రాజయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.



డప్పుకొట్టి ప్రచారం చేస్తున్న నాయకులు

'ఎమ్మెల్యే అనే భ్రమలోనే రెడ్యానాయక్'



మాట్లాడుతున్న యుగేందర్‌రెడ్డి

మరిపెడ రూరల్: రెడ్యానాయక్ ఓడిపోయి ఏడాది దాటినప్పటికీ ఇంకా ఎమ్మెల్యే అనే భ్రమలోనే ఉన్నాడని కాంగ్రెస్ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అబ్బాయిపాలెం తన గృహంలో మాట్లాడుతూ.. మరిపెడ మున్సిపాలిటీలో చైర్మన్, కౌన్సిలర్ల పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పాల్గొనాల్సి ఉందన్నారు. కానీ మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ బాధ్యత రాహిత్యం వల్ల ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు స్టేజీపై కూర్చోబెట్టడం ఏంటని ప్రశ్నించారు. కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, శ్రీపాల్‌రెడ్డి, కొండం దశరథ, మైనార్టీ నాయకులు ఖలీల్, ఖదర్, అఫ్జల్, కుడితి నర్సింహారెడ్డి, గుండగాని వెంకన్న పాల్గొన్నారు.

అందుబాటులో లేని వైద్యులు

గూడూరు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సమయానికి వైద్యులు లేకపోవడంతో ప్రమాదకర పరిస్థితులు వచ్చిన రోగి ఇబ్బందులు పడిన ఘటన ఆదివారం జరిగింది. మండలంలోని మచ్చర్లకు చెందిన సునీల్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గూడూరులోని పీహెచ్‌సీకి తరలించగా వైద్యులు లేరు. కేర్ టేకర్ నర్సు చికిత్స అందించారు. అనంతరం నర్సంపేటలో ఉన్న వైద్యులకు సమాచారం అందించగా గంట తర్వాత చేరుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయంలో చోరీ

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ పూజారి డి.అనిరుద్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం వచ్చి చూడగా ఆలయ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించామని తెలిపారు. విగ్రహాలపై రెండున్నర తులాల రెండు జతల బంగారు పుస్తెలు, 90 తులాల వెండి కిరీటాలు, షటారీ చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సామాజిక సేవలో ముందుండాలి

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పెద్దవంగర: సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ తమ వంతు తోడ్పాటు అందించి ఆదర్శప్రాయంగా నిలవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సుంకరి చైతన్య శ్రీనివాస్ సాకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. 1000 మంది పేద ప్రజలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. రూ.20లక్షలు సొంత డబ్బును వెచ్చిచ్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణ రూపు రేఖలు మారుస్తా..

తొర్రూరు: తొర్రూరు పట్టణ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. పదవీకాలం పూర్తి చేసుకున్న చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఐ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కమిషనర్ శాంతికుమార్, ఏఈ రంజిత్, నాయకులు పాల్గొన్నారు.



పెద్దవంగర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

తొర్రూరు రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపురంలో ఆదివారం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీఓ పూర్ణచందర్, ఏఓ భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్
- సంక్షేమ పథకాల పత్రాల పంపిణీ



గంగారం: లబ్ధిదారులకు పత్రాలను అందిస్తున్న తహసీల్దార్



పెద్దవంగరలో..



మరిపెడ రూరల్: లూనావత్‌తండాలో పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



గార్ల: బీఆర్‌ఎన్‌తండాలో పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య



కురవి: సీరోలు బూరుగు చెట్టు తండాలో..



డోర్నకల్: లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న అధికారులు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసాకు సంబంధించి ఆదివారం గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. - సాక్షి నెట్‌వర్క్

హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

గూడూరు: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జెండా ఆవిష్కరణ అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, అయిలబోయిన సమ్మక్క పాల్గొన్నారు.

'అమృత్' పనుల పరిశీలన

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఈఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్‌కుమార్ పరిశీలించారు. అనంతరం మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం పెద్ద చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ నవీన్‌కుమార్, ఏఈ విజయ పాల్గొన్నారు.